గ్లోబల్ యంగ్ లీడర్ గా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

- వరల్డ్ ఎకనామిక్ ఫోరం జాబితాలో పేరు

విశాలాంధ్ర-శ్రీకాకుళం: వరల్డ్ ఎకనామిక్ గ్లోబల్ యంగ్ లీడర్ 2025 జాబితా లో శ్రీకాకుళం ఎంపీ, కేంద్ర పౌర విమానాయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు పేరును వరల్డ్ ఎకనామిక్ ఫోరం చేర్చింది. ఈ జాబితాలో టెక్క వ్యవస్థాపకులు, మానవ హక్కుల, న్యాయవాదుల నుంచి ప్రపంచవ్యాప్తంగా మా రంగాల్లో ఉత్తమ నాయకత్వం కనబరిచిన యువ నాయకులు ఉన్నారు. ఈఫోరం విడుదల చేసిన జాబితాలో భారతదేశం నుండి ఎంపికైన ఏడుగురులో రామ్మోహన్ నాయుడు ఒకరు. యంగ్ లోఫర్ లీడర్ గా ఎంపిక కావడంపై రామ్మోహన్ నాయుడు స్పందిస్తూ వరల్డ్ ఎకనామిక్ ఫోరం ద్వారా యంగ్ గ్లోబల్ లీడర్ గా ఎంపిక కావడం గౌరవంగా భావిస్తున్నానని, గుర్తింపు ఒక్క నాకు చెందిందే కాదు అని, ముఖ్యమైన, ప్రభావితమైన నిర్ణయాలు తీసుకునే స్థానంలో దేశ యువత ప్రాధాన్యం పెరుగుతుందని ఇది సూచిస్తుందన్నారు. నిజాయితీ, నూతన ఆలోచనలు, సమగ్రతతో ప్రజలకు సేవ చేయాలని ఈ గుర్తింపు మా బాధ్యతను మరింత గుర్తు చేస్తుందన్నారు. 26 ఏళ్ల అతి చిన్న వయసులో 2014 లోన్ పార్లమెంట్ సభ్యుల్లో ఒకరిగా ఉండడం నుంచి 2024 ప్రధాని నరేంద్ర మోడీ మంత్రివర్గంలో అతి చిన్న వయస్సులో క్యాబినెట్ మంత్రిగా పనిచేయడం వరకు రామ్మోహన్ నాయుడు రాజకీయ ప్రయాణం యువతకి స్ఫూర్తిదాయకం. రామ్మోహన్ నాయుడు యంగ్ లీడర్ గా ఎంపీ కావడం పట్ల టిడిపి కుటుంబ సభ్యులతో పాటు, శ్రీకాకుళం జిల్లా వాసులు, దేశ యువత కూడా ఆనందం వ్యక్తపరిచారు.

ప్రజాసమస్యల పరిష్కారం కోసమే పల్లె నిద్ర : ఎమ్మెల్యే గొండు..

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ చేపట్టిన పల్లె నిద్ర కార్యక్రమానికి అనూహ్యస్పందన లభించింది. ప్రజాసమస్యల పరిష్కారం కోసమే పల్లె నిద్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని సీపన్నాయుడులోని కమ్యూనిటీ హాల్‌లో బుధవారం రాత్రి పల్లెనిద్ర చేశారు. గురువారం ఉదయం సీపన్నాయుడుపేట, ఫాజుల్‌బాగ్‌పేట ప్రాంతాల్లోని అన్ని వీధుల్లో ఎమ్మెల్యే పర్యటించారు. సీపన్నాయుడుపేటలోని మురికినీటి సమస్య ప్రధానంగా ఉందని, సమస్యను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. వ ప్రజల నుంచి భూసమస్యలు, విద్యుత్, కాలువలు, డ్రైన్లు, రోడ్లు వంటి వాటిపై ఫిర్యాదులు అందాయని ఎమ్మెల్యే చెప్పారు. వీటికి సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేశామని త్వరలో పనులు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గణపతి, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, స్థానిక కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించిన ప్రైవేట్ ఆసుపత్రులపై కఠిన చర్యలు

- జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిణి డా. సుజాత

- విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర-పలాస: ప్రభుత్వం నిబంధనలు అతిక్రమించిన ప్రైవేట్ ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ సుజాత హెచ్చరించారు. బుధవారం విశాలాంధ్ర దినపత్రికలో ప్రచురితమైన 'జిల్లాలో మెడికల్ మాఫియా' కథనానికి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారిణి గురువారం స్పందిస్తూ జిల్లాలో 71 ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, 13 అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 1 జిల్లా ఆసుపత్రి, 1 ఏరియా ఆసుపత్రి, 1 ప్రభుత్వ సర్వజన ఆసుపత్రులు ఉన్నాయని అలాగే జిల్లా పరిధిలో 172 ప్రైవేటు ఆసుపత్రులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రతీనెలా జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ కార్యాలయం నుండి ప్రోగ్రామ్ ఆఫీసర్లు నెలకు 30 ఆసుపత్రులను సందర్శించి పర్యవేక్షణ చేయడం, రికార్డులను పరిశీలించి రిసెప్షన్ ల వద్ద ధరల పట్టికను ఉండేటట్లు తగు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. వీటిని అతిక్రమించి వసూలుకు పాల్పడితే అటువంటి ప్రైవేటు ఆసుపత్రులపైన కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. జిల్లాలో ఉండే గైనకాలజిస్టులతో సమావేశము ఏర్పాటు చేసి సాధారణ ప్రసవాలు జరిగేటట్లు చూడాలని 50 శాతం కంటే ఎక్కువగా సిజేరియన్ ఆపరేషన్స్ జరిగిన ఆసుపత్రులకు షోకాజ్ నోటీసులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. గ్రామాలలో ఉండే పి.ఎమ్.పి., ఆర్.ఎమ్.పి.లను సమావేశ పరిచి గ్రామ స్థాయిలో అత్యవసర సమయంలో మాత్రమే రోగులకు ప్రథమ చికిత్స అందించి ఆసుపత్రులకు రిఫర్ చేయాలని సొంత వైద్యం చేయరాదని సూచించారు. దీనిని అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు ఆదేశించామని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉండే వైద్య సిబ్బంది అయిన ఎ.ఎన్.ఎమ్, ఎమ్.ఎల్.హెచ్.పి. ఆశా వలంటీర్లను ప్రతీ రోజు గృహ సందర్శనలో భాగంగా గర్భిణీ స్త్రీలను సందర్శించి ఆరోగ్య విద్యను అందిస్తూ ప్రభుత్వ ఆసుపత్రులలో సుఖప్రసవం కొరకు సంసిద్ధ పరచాలని సూచించామని తెలిపారు. ఎన్.సి.డి. సర్వేలో కొత్త కేసులను గుర్తించి వారిని ఎన్.సి.డి, సి.డి. పోర్టల్లో అప్ లోడ్ చేసి జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేయాలని ఆదేశించామన్నారు. ప్రజలకు ఆరోగ్యశ్రీ సేవలు, 108 సర్వీసు, 104, 102 సర్వీసులు, ఎన్.టి.ఆర్ వైద్య భరోసా మరియు ఇతర పథకాలపై ఆరోగ్య అవగాహన కల్పించాలని ప్రజలందరు ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి ఉచిత పరీక్షలు మరియు చికిత్స అందేటట్లు తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణ పై అవగాహన

విశాలాంధ్ర-టెక్కలి: విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని అగ్నిమాపక శాఖ అధికారి బి సూర్యారావు అన్నారు. మండలంలోని స్థానిక ఓక్లాండ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణపై సిబ్బంది గురువారం అవగాహన కల్పించారు. అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, మంటలను ఆర్పటంలో మెలకువలను, మంటలలో చిక్కుకున్నప్పుడు తప్పించుకునే విధానాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులతో స్వయంగా మంటలను ఆర్పడం పై అగ్నిమాపక పరికరాలతో మాక్ డ్రిల్ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి దుర్గారావు, సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతుల ఆదాయం పెంచడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: రైతుల ఆదాయం పెంచడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పలాస ఎంఎల్‌ఏ గౌతు శిరీష అన్నారు.గురువారం వజ్రపుకొత్తూరు మండల కేంద్రంలో డి ఆర్ డి ఎ వెలుగు ఏపీఎం గొడబ ప్రసాద్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. సమీకృత ఉద్యాన అభివృద్ధి మిషన్ రాష్ట్రీయ కృషి వికాస యోజన సౌజన్యంతో రూ.15 లక్షలు వెచ్చించి నిర్మించిన రైతు ఉత్పదారుల సంస్థ సేకరణ కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ రాయితీలను రైతుల వినియోగించుకోవాలని కోరారు. కూటమి ప్రభుత్వం అన్ని వర్గాలను ముఖ్యంగా రైతులను ఆదుకోవడంలో ముందుంటుందని తెలిపారు.రాష్ట్ర ప్రజల ఆదాయం పెరిగేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలు చేస్తున్నారని అన్నారు.ప్రతీ ఇంటికి ప్రభుత్వ పథకం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాయితీ పథకాలపై రైతులకు అవగాహన సదస్సు లు ఏర్పాటు చేయాలని అధికారులను సూచించారు.కష్టపడే వారిని ప్రభుత్వ సహకారం అందిస్తుందని తెలిపారు.వినూత్న ఆలోచనలతో ఆదాయం పెంచుకునే మార్గాలను అన్వేషించాలని కోరారు.రైతు ఉత్పత్తిదారుల సంఘం సేవలు జిల్లాకే ఆదర్శంగా నిలవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సురాడ మోహనరావు, పుచ్చ ఈశ్వర రావు,నెయ్యిల సూర్యనారాయణ, దున్న షణ్ముఖ రావు, శశి భూషణ్,కొనారి కిరణ్ కుమార్,రామకృష్ణ ఎంపిడిఓ రమేష్ నాయుడు, ఉప తహసిల్దార్ మురళీ కృష్ణ, ఉద్యానవన శాఖ అధికారి సునీత,వెలుగు ఏరియా కోఆర్డినేటర్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

పలాస జూనియర్ సివిల్ జడ్జి మాధురి

విశాలాంధ్ర-పలాస: వచ్చే నెల 10న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని పలాస మండల న్యాయ సేవ సంఘము అధికారి, జూనియర్ సివిల్ జడ్జి యూ. మాధురి అన్నారు. గురువారం పలాస జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ ఆవరణలో న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది, ఎక్సైజ్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాధురి మాట్లాడుతూ రాజీ పడదగ్గ సివిల్ మరియు క్రిమినల్ కేసులు, భార్య భర్తల కేసులు, వరకట్న నిషేధ కేసులు, మనోవర్తి కేసులు అదే విధంగా చెక్ బౌన్స్ కేసులు కూడా అదాలత్‌లో రాజీ చేస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవా ల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ కృష్ణ, ఏపీపీ రమేష్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బి కేర్ పట్నాయక్, కార్యదర్శి కాళిదాసు, సంయుక్త కార్యదర్శి జీఎంఎస్ అనిల్ రాజు, గ్రంధాలయ నిర్వాహకులు కోత రజనికుమార్, జి. ప్రభాకర్, రవి కుమార్, శ్యామ్, ఎక్సైజ్ సీఐ మల్లికార్జున్ రావు, కాశీబుగ్గ ఎస్.ఐ.మెట్ట చంద్రరావు, వజ్రపు కొత్తూరు ఏఎస్ఐ జిన్నారావు కోర్ట్ కానిస్టేబుళ్లు కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

అన్నా క్యాంటీన్ నిర్మాణానికి స్థల సేకరణ

-పేదల ఆకలి తీర్చటానికే అన్నా క్యాంటీన్

- ఎమ్మెల్యే రమణమూర్తి

విశాలాంధ్ర-నరసన్నపేట: పేదల ఆకలి తీర్చటానికే అన్నా క్యాంటీన్లు నిర్మాణం చేపడుతున్నామని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. గురువారం స్థానిక రోడ్లు, రహదారులు భవనాల శాఖ అతిథి గృహంలో శ్రీకాకుళం ఆర్డీఓ, సాయి ప్రత్యూష, మండల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే, రమణమూర్తి అన్నా క్యాంటీన్ నిర్మాణానికి స్థల సేకరణ, రాజుల చెరువు సుందరీకరణపై అధికారులతో మాట్లాడి, క్యాంటీన్ నిర్మాణానికి స్థలాన్ని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్, రోణంకి కృష్ణంనాయుడు, మేజర్ పంచాయితీ వైస్ సర్పంచ్, సాసుపల్లి కృష్ణబాబు, టిడిపి నాయకులు, ఖైరి భాస్కరరావు, గొద్దు చిట్టిబాబు, కింజరాపు రామారావు, జామి వెంకటరావు, రావాడ గణపతిరావు, తహశీల్దార్, టి.సత్యన్నారాయణ, ఎంపిడిఓ, బి.మధుసూధనరావు, పంచాయితీ ఈ.ఓ, పి.ద్రాక్షాయిణి, మండల సర్వేయర్, అప్పలస్వామి, పంచాయితీరాజ్, ఏ.ఈ, బి.నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం జగతి ఫీడర్ లైన్లోని జంగిల్ క్లియరెన్స్ చేయు నిమిత్తం శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు లండారిపుట్టుగ, కొండిపుట్టుగ, కొత్తపుట్టుగ, ఇంటివెనుకపుట్టుగ, సిలగాం గ్రామాలకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందని పలాస ఈఈ జి. యజ్ఞేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామాల వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఆలివ్ రిడ్లే తాబేళ్ళ అవగాహనపై చిత్రలేఖనం పోటీలు

విశాలాంధ్ర-నరసన్నపేట: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో ఆలివ్ రిడ్లే తాబేళ్ళ సంరక్షణపై అవగాహన కల్పించేందుకు విధ్యార్థులకు చిత్రలేఖనం పోటీలు మండల స్థాయిలో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ పోటీల్లో మండలంలోని పలు పాఠశాలల నుండి 42మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొనగా, వీరిలో ప్రథమ బహుమతి, సత్యవరం జెడ్‌పిహెచ్ఎస్‌కు చెందిన బి.ఎల్.ప్రసాద్ కైవసం చేసుకోగా, ద్వితీయ బహుమతి, పెద్ద బొరిగివలస జెడ్‌పిహెచ్ఎస్‌కు చెందిన బి.సౌమ్య గెల్చుకుంది. వీరు ఈనెల 18న శ్రీకాకుళంలో జరిగే జిల్లా స్థాయి చిత్రలేఖనం పోటీల్లో పాల్గొంటారు. పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ఎం.ఈ.ఓలు, యు.శాంతారావు, పి.దాలినాయుడు అభినందనలు తెలిపారు.

తాబేళ్ల సంరక్షణపై చిత్రలేఖన పోటీలో విజేతలకు బహుమతులు

విశాలాంధ్ర-కవిటి: జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు ఆలివ్ రెడ్లే తాబేళ్ల సంరక్షణపై కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో మండలం లోని వివిధ పాఠశాలల నుంచి 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారు బొమ్మలు గీసి, ఆలివ్ రిడ్లే తాబేళ్ల సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంఈవో ధనుంజయ మజ్జి మాట్లాడుతూ భావి జీవితానికి ఎంతో అవసరమైన తాబేళ్లను ఎప్పుడు రక్షిస్తుండాలన్నారు. ఇందులో ప్రథమ బహుమతి జి.రోషిని (జడ్పీహెచ్ఎస్ బెలగాం) ద్వితీయ బహుమతిని దుద్ది. లిఖిత (ప్రభుత్వ ఉన్నత పాశాల కవిటి) నిలిచారు. వీరికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం మల్లేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు కేబినెట్ ఆమోదం హర్షణీయం

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఎస్సీ వర్గీకరణకు కేబినెట్ ఆమోదం తెలపడం హర్షణీయమని ఎస్సీ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బోనెల అప్పారావు, జిల్లా విజిలెన్స్ మోనటరింగ్ కమిటీ మెంబర్ తోట రాములు అన్నారు. ఆమదా లవలస పట్టణ టీడీపీ కార్యాలయంలో గురువా రం మీడియాతో మాట్లాడుతూ దళితుల అభి వృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని మరో సారి సీఎం చంద్రబాబునాయుడు రుజువు చేసి చూపించారన్నారు. గతంలో రాజీవ్ రంజాన్ మిశ్రా ఇచ్చిన నివేదిక, దానిపై మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదికపై కేబినెట్ చర్చించిందని, వీటి ప్రకారం 200 పాయింట్ల రోస్టర్ అమలుకు నిర్ణయించింద న్నారు. ఎస్సీ వర్గీకరణ కింద గ్రూప్%-%1లో 12 ఉప కులాలకు 1 శాతం, గ్రూపు%-%2లో 18 ఉప కులా లకు 6.5 శాతం, గ్రూపు%-%3లో 29 ఉప కులాలకు 7.5 శాతం రిజర్వేషన్లు అమలు చేసేలా ఆమోదం తెలిపిందన్నారు. అన్ని జిల్లాల్లో ఈ ఆర్డినెన్స్ అమ ల్లోకి వస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసినట్లు తెలి పారు. ఈ సమావేశంలో పలు దళిత సంఘాల నాయకులు, టీడీపీ దళిత కమిటీ నాయకులు పాల్గొన్నారు.

దుర్గంధమయం అలుదు ప్రధాన రహదారి



విశాలాంధ్ర-జలుమూరు: సారవకోట మండలం అల్లు ప్రధాన హైవే పక్కన పారిశుధ్య పనులు క్షీణించడంతో ప్రధాన హైవే రహదారి పై ప్రయాణం చేస్తున్నవారు కంపును భరించలేక పోతున్నామని పలువురు ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. ఒడిస్సా ఆంధ్ర ప్రధాన హైవే రహదారి పక్కనే ఇటువంటి దారుణ పరిస్థితి ఉంటే గ్రామీణ ప్రాంతాలు ఎలా ఉంటాయోనని పలువురు మేధావులు పెద్దలు విమర్శిస్తున్నారు. ఇక్కడ అనేకసార్లు అధికారులు పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాలు చేపడుతున్న వారానికి రెండుసార్లు ఇదే పరిస్థితి ఏర్పడుతుందని ఇక్కడ ఇలా జరగడానికి గల కారణాలపై అధికారులు పాలకులు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి దీనిని పూర్తిస్థాయి నిర్మూలన కార్యక్రమాన్ని చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. వృద్ధులు పిల్లలు ఆరుబయట మలమూత్ర విసర్జన చేయడం మరింత దారుణంగా పరిస్థితి ఏర్పడిందని ఇలాగే కొనసాగితే మరి కొద్ది రోజుల్లో ఇక్కడ వారు అనారోగ్య పరిస్థితులు తప్పవని విమర్శలు వస్తున్నాయి.

మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర-మందస: మహిళా హక్కుల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మార్గదర్శి కోఆర్డినేటర్లు టి నర్మద, వై ఝాన్సీ లు అన్నారు.గురువారం మండలం సాబకోట గ్రామంలో మహిళ మార్గదర్శి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం వేతనదారులకు మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికల చదువులకు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని, 18 సంవత్సరాలలోపు బాలికల వివాహాలు చేయవద్దని బాల్య వివాహాలు చట్ట నేరమని అన్నారు. సమాజంలో మహిళలు సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలని కోరారు. మహిళలపై లైంగిక దాడులు వేధింపులు బలవంతపు వీడియో చిత్రీకరణలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సచివాలయం కార్యదర్శి చిరంజీవి అంగన్వాడీ కార్యకర్త కే ప్రభావతి వివిధ శాఖల ఉద్యోగులు ఆనందమోహిని జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒడిశా యువకుడు మృతి

విశాలాంధ్ర-సోంపేట: బారువ పోలీస్ స్టేషన్ పరిధిలో జాతీయ రహదారిపై గురువారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒడిశాకు చెందిన ఓ యువ కుడు అక్కడికక్కడే మృతి చెందగా మరో యువకునికి తీవ్ర గాయాలయ్యాయి. బేసి రామచంద్రాపురం బూరగాం గ్రామాల మధ్య పలాస వైపు ద్విచక్ర వాహనంలో వెళ్తున్న యువకులు బైక్ అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టారు. ఈ క్రమంలో పక్కనున్న రోడ్డుపై పడిపోవడంతో ఒడిశా రాష్ట్రానికి రుద్ర శెట్టి(23) అనే యువకుడి పై నుంచి లారీ వెళ్లిపోవడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. రెండో వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా స్థానిక ఆసుపత్రిలో చేర్పించారు. బారువ ఎస్సై హరిబాబు నాయుడు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గంగువాడ సి సి రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే ఎంజిఆర్

విశాలాంధ్ర-హిరమండలం/పాతపట్నం: పాతపట్నం మండలంలోని గంగువాడ గ్రామంలో ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ 10 లక్షల నిధులతో పూర్తి చేసిన సి.సి రోడ్డును పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు గురువారం ప్రారంభోత్సవం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మాట్లాడుతూ పాతపట్నం నియోజకవర్గం లో మారు మూల గ్రామాల అభివృద్దే ధ్యేయం గా పనిచేస్తున్నానని నా పదవి కాలంలో ఇంకా పూర్తి గా నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ

ధనుపురం లో ప్రభుత్వ పాఠశాల స్పెషల్ డ్రైవ్

విశాలాంధ్ర-హిరమండలం: ప్రభుత్వ పాఠశాలల్లో, విద్యా ప్రమాణాలు మరింత మెరుగు పరిచేందుకే, ఆయా తల్లిదండ్రులు కోరిక మేరకు, త్వరలోనే మోడల్ ప్రైమరీ పాఠశాలలను, ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నట్లు, మండల విద్యాశాఖ అధికారి కె.రాంబాబు ప్రకటించారు. గురువారం మండలంలో గల, ధనుపురం ప్రాథమిక పాఠశాల పరిధిలో నిర్వహించిన, న్యూ అడ్మిషన్లు స్పెషల్ డ్రైవ్ క్యాంపెయిన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జీవో నెంబర్ 117 సవరణలో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రుల కోరిక మేరకు ఏర్పాటు కానున్న ఈ మోడల్ ప్రైమరీ పాఠశాలలో ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు గల, ప్రతి తరగతికు ఒక ఉపాధ్యాయులను ప్రభుత్వం నియమించనుందని, ఆయన తెలిపారు. దీంతోపాటు ఆయా పాఠశాలలకు ,అనేక మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ జీవ ప్రాప్తికి పాఠశాలల్లో, 45 మంది విద్యార్థులు సంఖ్య దాటి ఉంటేనే, ప్రభుత్వం ఈ మోడల్ స్కూల్ ను మంజూరు చేస్తుందని ఆయన తెలిపారు. అదే విధంగా మరికొన్ని ప్రాంతాల్లో 45 మంది విద్యార్థులకు తక్కువగా ఉంటూ సహజసిద్ధమైన అడ్డంకులు ఉండి ఆయా తల్లిదండ్రులు కోరిక మేరకు, మోడల్ ప్రైమరీ స్కూల్ ను ప్రభుత్వ మంజూరు చేసే అవకాశం ఉందని ఆయన తెలిపారు. అదే విధంగా రానున్న కొత్త విద్యా సంవత్సరంలో, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య భారీగా పెంచేందుకు, ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం. కె. చంద్రరావు, అసిస్టెంట్ పీ.పావని మరియు ఎస్ఎంసి సభ్యులు, ఈ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గిరిజన గ్రామాల్లో దొంగలు హల్‌చల్

దొంగల దాడిలో గిరిజన మహిళకు గాయాలు

విశాలాంధ్ర-మందస: మందస మండలం సాబకోట గిరిజన పంచాయతీ గిరిజన గ్రామాల్లో ప్రతిరోజు రాత్రి పూట దొంగలు మరణాయుధాలతో హల్ చల్ చేస్తున్నారు. దీంతో గిరిజనులు భయాందోళన చెందుతున్నారు. రోజు రాత్రిపూట ఒక కారుతో పాటు నాలుగు ద్విచక్ర వాహనాల్లో దొంగలు సంచరిస్తున్నారని గిరిజనులు తెలిపారు. ఈ నేపథ్యంలో గురువారం వేకువజామున ఇదే పంచాయతీ బిత్తరబంధ గిరిజన గ్రామంలో ఇంటి ఆవరణలో నిద్రిస్తున్న గిరిజన మహిళ సవర మల్లిక చెవిలో ఉన్న బంగారం రింగులను పట్టుకుపోయారు. దొంగలను ఆమె ప్రతిఘటిస్తున్న సమయంలో ఆమెపై కత్తితో దాడి చేశారు. ఈ సంఘటనలో ఆమె చెవి పై కత్తి దెబ్బలు తగిలాయి తీవ్ర గాయాలపాలైన ఆమెను 108లో గిరిజనులు హరిపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. ఆమెకు ఆసుపత్రి వైద్యులు జోగినా యుడు వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ విషయంపై మందస పోలీస్ స్టేషన్ లో బాధిత మహిళా కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. పోలీసులు జరిగిన సంఘటనపై దర్యాప్తు జరుపుతున్నారు. కాగా గిరిజన గ్రామాల్లో రాత్రిపూట ప్రత్యేక వాహనాల్లో దొంగలు సంచరిస్తుండడంతో గిరిజనులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దొంగలు బారి నుండి గిరిజనులకు రక్షణ కల్పించాలని పోలీసులను కోరుతున్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

విశాలాంధ్ర-రణస్థలం: ఫైర్ వారోత్సవాలలో భాగంగా గురువారం ఎన్ఈఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సెన్స్, బంటుపల్లి గ్రామం, రణస్థలం నందు విద్యార్థులకు స్కూల్స్ నందు అగ్ని ప్రమాదాలు ఎలా జరుగుతాయి, అగ్ని ప్రమాదాలు జరిగినపుడు వాటిని ఎలా నివారించాలి, ప్రమాదం లో చిక్కుకున్న తోటి వారిని ఎలా కాపాడాలని ఎవాక్యూషన్ డ్రిల్స్ ను స్కూల్ స్టూడెంట్స్, టీచింగ్ స్టాఫ్,నాన్ టీచింగ్ స్టాఫ్ ను ఇన్‌వాల్వ్ చేసి అగ్నిమపాక సిబ్బంది తో చేసి చూపించి అదేవిధంగా అక్కడున్న విద్యార్థుల తో ఎవాక్యూషన్ డ్రిల్స్ చేపించారు. ఇవక్యూషన్ మెథడ్స్ వారితో చేపించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఈఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సెన్స్ డైరెక్టర్ తేజ బాబు, అగ్నిమాపక అధికారి ఫైల్ అశోక్ సిబ్బంది పాల్గొన్నారు. స్కూల్ సేఫ్టీ నకు సంబందించిన కరపత్రాలు అందించారు.

ఖరీఫ్ సాగుకు వ్యవసాయశాఖ సన్నాహాలు

పెద్దసంఖ్యలో భూసార పరీక్షలు

విశాలాంధ్ర-సోంపేట: సోంపేట మండల వ్యవసాయ శాఖ రానున్న ఖరీఫ్‌కు ఇప్పటికే సన్నద్ధమైంది. వ్యవసాయ ఉపసంచాలకులు కె.జగన్మో హనరావు, మండల వ్యవసాయాధికారి బొర్ర నర్సింహమూర్తి నేతృత్వంలో వ్యవసాయ సహాయకుల క్షేత్రస్థాయి పర్యవేక్షణలో రైతుల పొలాల నుంచి భారీగా మట్టినమూనాలు సేకరించి భూసార పరీక్షలు చేపడుతున్నారు. బారువ పంట పొలాల్లో గురువారం వ్యవసాయాధికారి నర్సింహమూర్తి స్వయంగా రైతుల సమక్షంలో మట్టి నమూనాలు సేకరించారు. మండలంలో 852 మట్టి నమూనాలు సేకరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ విషయంలో రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని భూసార స్థితిగతులను తెలుసుకుని తద్వారా ఎరువుల యాజమాన్యం చేపట్టి మంచి దిగుబడులను సాధించే పరిస్థితిని విస్మరించవద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు దున్న సత్యం, నూకల పున్నయ్య, వ్యవసాయ సహాయకులు పవిత్ర, ప్రవీణ్ పాల్గొన్నారు.

మోడల్ ప్రాథమిక పాఠశాలలలో ప్రైమరీ స్కూల్ హెచ్. ఎమ్ పోస్టులు మంజూరు చేయాలి

ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి గురుగుబెల్లి రమణ

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ప్రభుత్వం ఏర్పాటు చేయదలచిన 7500 మోడల్ ప్రాథమిక పాఠశాలలలో ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ పోస్టును మంజూరు చేసి ఎస్జీటీలకు పదోన్నతులు కల్పించాలని, దీనివల్ల ఐదుగురు టీచర్లు ఉన్న ఆదర్శ ప్రాథమిక పాఠశాలలలో ఒక సీనియర్ టీచర్ హెడ్మాస్టర్ గా ఉండటం వల్ల నాణ్యమైన బోధన విద్యార్థులకు అందుతుందని, పాఠశాలలపై మంచి పర్యవేక్షణ ఉండి విద్యార్థులు ప్రగతికి దోహద పడుతుందని ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి గురుగుబెల్లి రమణ అన్నారు. స్థానిక యస్ఆర్ దాసరి క్రాంతి భవన్ లో గురువారం ఎస్ టి యు నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో జి.రమణ మాట్లాడుతూ ఆదర్శ పాఠశాల కాని వాటి విషయంలో కూడా ప్రభుత్వం పూర్తి దృష్టి సారించి తెలంగాణ రాష్ట్రంలో వలె రోల్ 11 వద్ద రెండో ఎస్జీటీ పోస్టు కేటాయించాలన్నారు. ఏకోపా ధ్యాయ పాఠశాలల్లో కూడా విద్యా వాలంటీర్లు నియమించాలని ప్రభు త్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ తొమ్మిది వందల పాఠశాలల నుండి మూడు,నాలుగు,ఐదు తరగతుల విద్యార్థులను ప్రైమరీ పాఠశాలలోనే చేర్పించి సరిపడినన్ని ఎస్జీటీ పోస్టులు మంజూరు చేసి నాణ్యమైన విద్య అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పి.రామకృష్ణ, చింతల రామారావు,కూన శ్రీనివాసరావు, జి.శ్రీనివాసరావు,యన్. లక్ష్మణరావు, ఎం.మురళీధర్, చౌదరి జగన్, ఎం తేజ, జి.తిరుమల రావు, డీవీయన్ పట్నాయక్ పలు మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

2029 ఎమ్మెల్యే పదవే టార్గెట్ గా బీజేపీ జనసేన పార్టీలు..

- ఉన్న పదవీ కాపాడే దిశగా ఎమ్మెల్యే మామిడి -

ఇవి పాతపట్నం తాజా రాజకీయ పరిస్థితులు



మామిడి గోవిందరావు | సీరిపురం తేజేశ్వరరావు | కొరికాన భారతి

విశాలాంధ్ర-కొత్తూరు: పాతపట్నం. తాజా రాజకీయ పరిస్థితులను విశ్లేషణ చేస్తే ఇలా అనిపిస్తుంది. ప్రస్తుతం టీడీపీ కి చెందిన ఎంఎల్‌ఏ మామిడి గోవిందరావు అధికారంలో ఉన్నారు. మరో నాలుగేళ్లలో జరగబోయే ఎన్నికల్లో కూడా టీడీపీ పాతపట్నం నుండే పోటీకి దిగుతానన్న ధీమాతో ఉన్నారు. ఎందుకంటే ఆ టిక్కెట్లు తనకే అన్నట్లు ఎంఎల్ఏ మామిడి ఒక వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. ఇక..ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో భాగస్వామి అయిన బీజేపీ పార్టీ. కి 2029 లో సాదారణ ఎన్నికల్లో పాతపట్నం సీటు తమకే నని, ఇక్కడ నుండీ పోటీ కి ఆసక్తి చూపుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షులు సీరిపురం తేజేశ్వరరావు గట్టి నమ్మకంతో ఉన్నారు. ఆ దిశగా రాజకీయంగా అడుగులు ముందుకు సాగుతున్నాయి. ఆ పార్టీ రాష్ట్ర, కేంద్ర పెద్దలతో మంచి సంబంధాలను, సిరిపురంలో కొనసాగి స్తున్నారు ఇక కూటమి ప్రభుత్వంలో మరో భాగస్వామి జనసేన పార్టీ కి చెందిన భారతి రానున్న ఎన్నికల్లో పాతపట్నం నుండి ఎంఎల్‌ఏ పదవీ.కి పోటీపడాలన్న భావనతో కొరికాన ట్రస్ట్ ద్వారా ముఖ్యంగా. పాతపట్నం. నియోజకవర్గంలో ప్రజలకు విశేష సేవలు అందిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో కూటమి.ఉన్నా ? లేకున్నా జనసేన. పార్టీ అభ్యర్థిగా పోటీ ఖాయం అని జనసేన నాయకురాలు కొరికాన భవాని తన అనుచరులు వద్ద బాహాటంగా అంటున్నారు.

టెక్కలి - శ్రీకాకుళం ఆర్టీసీ బస్సు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-జలుమూరు: డివిజన్ కేంద్రం టెక్కలి నుండి జిల్లా కేంద్రం శ్రీకాకుళంకు వయా తెంబూరు బొంతు జంక్షన్ హిరమండలం మీదుగా శ్రీకాకుళం వరకు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వారు బస్సు ఏర్పాటు చేయాలని ఈ ప్రాంతానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు ప్రయాణికులు కోరుతున్నారు. టెక్కలి నుండి శ్రీకాకుళానికి పక్క రహదారి ఉన్నప్పటికీ అధికారులు బస్సు ఏర్పాటు చేయకపోవడం విచారకరమని అన్నారు. ఇటువంటి మారుమూల ప్రాంతాల్లో ప్రయాణం సాగాలంటే నరకం అనుభవిస్తున్నామని బస్సులు లేనందున ఆటోలతో అనేక ఇబ్బందులు పడుతున్నామని అనుకునే సమయానికి చేరలేకపోతున్నామని విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు పాలకులు పరిశీలించి శ్రీకాకుళం టెక్కలి బస్సు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

విశాలాంధ్ర
పేజి : 2
శ్రీకాకుళం
శుక్రవారం 18, ఏప్రిల్ 2025

ప్రభుత్వం ఏదైనా.. కబ్జాలు కామన్..!

అధికార టీడీపీ.. ప్రతిపక్ష వైసీపీ పోటాపోటీగా వినతులు

తలలు పట్టుకుంటున్న రెవెన్యూ అధికారులు

విశాలాంధ్ర - పలాస: రాష్ట్రంలో ఏ ప్రభుత్వం వచ్చినా... పలాస నియోజకవర్గంలో గల పలాస, మందస, వజ్రపుకొత్తూరు మండలాలతో పాటు పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో ప్రభుత్వ భూ ఆక్రమణలు కామన్ అయిపోయాయి. మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ భూములు, కాలువలు, చెరువులు, కొండలు, పోరంబోకు భూములు ఆక్రమణలు సర్వ సాధారణమైపోయాయి. అధికారంలోకి ఏ పార్టీ వచ్చినా ఆ పార్టీ చోటా నాయకులు దృష్టి కేవలం ఆక్రమణలపైనే ఉంటుందన దంలో అతిశయాక్తి లేదు. నవ్యాంధ్రప్రదేశ్ ఏర్పాటు అయిన తరువాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి రావడంతో ఆ పార్టీకి చెందిన కొంతమంది నాయకులు జంట పట్టణాల్లో గల భూ ఆక్రమణలపైనే దృష్టిసారించారని విమర్శలు ఉన్నాయి. ఒక్కసారి అవకాశం ఇవ్వండి అంటూ అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం కాలంలో కూడా తామేమి తక్కువ తినలేదని, ఆ పార్టీకి చెందిన చోటా నాయకులు అంతకు ముందున్న కబ్జాల పరంపరను కొనసాగించి తామేమి తక్కువ కాదని నిరూపించినట్లు ప్రజలు గుసగుస లాడు కుంటున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే పలాస నియోజక`వర్గంనకు సంబంధించి ప్రభుత్వ భూముల ఆక్రమణలను తొలగిస్తామని చెప్పుకొచ్చిన నాయకులు అధికారంలోకి వచ్చి 10 నెలలు అవుతున్నా అటువైపుగా దృష్టిసారించకపోవడం ఇటీవల ఆక్రమణలు తొలగిం చాలంటూ రెవిన్యూ అధికారుల దృష్టికి తెలుగుదేశం నాయకులు తీసుకువెళ్లారు. దీనిని సవాల్ చేస్తూ వైసీపీ నాయకులు కూడా జంట పట్టణాల్లో ఉన్న అక్రమణలను తొలగించాలని కోరుతూ పలాస తహశీల్దార్ కళ్యాణ్‌చక్రవర్తికి అధికార టీడీపీ పార్టీ, ప్రతిపక్ష వైసీపీ నాయకులు వినతిపత్రాలను అందజేశారు. అయితే మున్సిపాలిటీ పరిధిలో గల ప్రభుత్వ భూములు, కాలువలు, చెరువులు ఎప్పుడో నామరూపాలు లేకుండా పోయాయి. ఆయా భూముల్లో పక్కా భవనాలు, నిర్మాణాలు జరిగిపోయాయి. గతంలో టీడీపీ కౌన్సిలర్ గురిటి సూర్యనారాయణ చెరువులో ఇళ్లు నిర్మించారంటూ దానిని తొలగించేందుకు అప్పటి అధికార పార్టీ అండదండలతో రెవిన్యూ అధికారులు పెద్ద పెద్ద వాహనాలతో వెళ్లినా ఒక్క ఇటుక ముక్కను కూడా తీయలేకపోయారు. రెండు రాత్రులు హంగామా చేసినా భవనాన్ని కూల్చలేకపోయారు. ప్రస్తుతం కూడా రెండుపార్టీలకు చెందిన నాయకులు ఇచ్చిన వినతులతో రెవిన్యూ అధికారులు తలలు పట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సిట్ లాంటి ఒక ప్రత్యేక దర్యాప్తు సంస్థతో ఆక్రమణలపై దర్యాప్తు జరిపి పూర్తి స్థాయిలో తొలగించాలని జంట పట్టణాల ప్రజలు కోరుతున్నారు.

ప్రభుత్వ భూముల ఆక్రమణలపై దర్యాప్తు చేయాలి : టీడీపీ

పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో గల 31వ వార్డుల్లో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములను తిరిగి ప్రభుత్వానికి అప్పగించే విధంగా చర్యలు తీసుకోవాలని ఏపిటిపిసి చైర్మన్ వజ్జ బాబూరావు , పట్టణ టీడీపీ అధ్యక్షులు బద్ధ నాగరాజులు కోరారు. ఈ మేరకు బుధవారం పలాస తహశీల్దార్ కళ్యాణ్‌చక్రవర్తికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూదికొండ ప్రాంతం, పురుషోత్తం సర్వే నెం.346లో సచివాలయం వెనుక ప్రాంతంలో గల 80సెంట్లు ప్రభుత్వ భూమిని ఆ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి శిష్టి గోపి ఆధ్వర్యంలో ఆక్రమణలకు గురైందని గుర్తించామన్నారు. దీనిని ప్రభుత్వపరం చేయాలని వారు కోరారు. అదే విధంగా మున్సిపాలిటీ వ్యాప్తంగా చెరువులు, కాలువలు, శ్మశానాలు, వరద కాలువలు కూడా ఆక్రమణలకు గురయ్యాయని, వీటిపై దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో టీడీపీ నాయకులు లొడగల కామేశ్వరరావు యాదవ్, గాలి క్రిష్ణారావు, కొండె నర్సింహ, సత్యం, చిన్ని, డొక్కరి శంకర్, సప్ప నవీన్‌లు ఉన్నారు.

భూ ఆక్రమణలు వెలికి తీయాలి : వైసీపీ

పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో వైసీపీ నాయకులు భూ ఆక్రమణలకు పాల్పడ్డారని టీడీపీ నాయకులు ఫిర్యాదు చేయడం శుభపరిణామమని, ఆక్రమణలను భూములను రెవిన్యూ అధికారులు వెలికి తీసి ప్రభుత్వపరం చేయాలని వైసీపీ పట్టణాధ్యక్షులు శిష్టి గోపి అన్నారు. ఈ మేరకు గురువారం పలాస తహశీల్దార్ కళ్యాణ్‌చక్రవర్తికి వినతిపత్రం అందజేశారు. గతంలో టీడీపీ నాయకులు చేపట్టిన ఆక్రమణలను పూర్తి వివరాలతో అందిస్తున్నామని, వీటిపై సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వపరం చేయాలని కోరారు. పలాస పురుషోత్తపురం రెవిన్యూ పరిధి సర్వే నెం.51లో సుమారు 4 ఎకరాల భూములను, సర్వే నెం.395/1, 362/2బి, 362/7ఎ నెంబర్లులో, అలాగే కాశీబుగ్గ సర్వే నెం.234/1లో తప్పుడు రిజిస్ట్రేషన్లు చేసి భూములను టీడీపీ నాయకులు అమ్మేశారని, పురుషోత్తపురం సర్వే నెం.51లో కూడా ప్రభుత్వ భూమి ఇళ్ల స్థలాలుగా మార్చి అమ్మేశారని ఆరోపించారు. పలాస పరిధి అనంతపురంలో శనీశ్వరుడు కొండ భాగాన్ని సర్వే నెం.253లో ఉన్న సుమారు 40 సెంట్ల భూమిలో కంకర తవ్వి చదును చేసి ఒక టీడీపీ నాయకుడు తన బంధువులు, మిత్రుల పేరుతో పక్కన గల సర్వే నెంబరు వేసి జిరిస్ట్రేషన్ చేసి కోట్లాది రూపాయలు సొమ్ము చేసుకున్నారని ఆరోపించారు. పద్మనాభపురం రెవిన్యూ సర్వే నెం.362/5లో సూదికొండ నుంచి పద్మనాభపురం సమీపంలో గల ఎఎంసి గొడాం వెనుక భాగం నుంచి తాళ్లచెరువుకు వెళ్లే వరదకాలువ సుమారు 2 ఎకరాల 31 సెంట్లు ప్రభుత్వ భూమిని కొంతమంది టీడీపీ నాయకులు ఆక్రమణలు చేసి ఇళ్ల స్థలాలుగా మార్చి అనేక మంది మధ్యతరగతి కుటుంబాలకు అమ్మకాలు చేసి కోట్లాది రూపాయలు దండుకున్నారని ఆరోపించారు. అప్పటి టెక్కలి సబ్ కలెక్టర్ వికాష్ మర్మత్ స్వాధీనం చేసుకొని అది ప్రభుత్వ భూమని, హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసినా దానిని తొలగించి తిరిగి తమ ఆధీనంలోకి తీసుకున్నారని తెలిపారు. వీటిపై సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు బత్తిని హేమారావు, అంబటి ఆనందరావు, బమ్మిడి సంతోష్, తూముల శ్రీనివాసరావు, బమ్మిడి దుర్యోధనరావు, దువ్వాడ రవి, కంచరాన భాస్కరరావు, తూముల శ్రీనివాస్, గొండు మోహన్, గుజ్జు జోగారావు, వాయలపల్లి లక్ష్మణ్, బోనెల రవి, నర్తు వెంకటరమణ, నెయ్యిల శివలు పాల్గొన్నారు.

భూ కబ్జాలపై ఫిర్యాదులు శుభపరిణామం సామాజికవేత్త డా.దువ్వాడ

అధికార టీడీపీ, ప్రతిపక్ష వైసీపీ నాయకులు తమ వద్ద ఉన్న ఆధారాలతో పలాస తహశీల్దార్ కళ్యాణ్‌చక్రవర్తికి భూ కబ్జాల విషయమై ఫిర్యాదులు చేయడం శుభపరిణామమని సామాజిక వేత్త ప్రముఖ వైద్యులు దువ్వాడ జీవితేశ్వరరావు అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రెండు పార్టీలకు చెందిన నాయకుల వద్ద ఉన్న స్పష్టమైన సమాచారంతో రెవిన్యూ అధికారుల వద్దకు వెళ్లి భూ కబ్జాల విషయమై నిగ్గుతేల్చాలని ఫిర్యాదులు చేసినందుకు వారిని అభినందించారు. రెవిన్యూ అధికారులకు పని భారం లేకుండా భూ ఆక్రమణల వివరాలను కూడా ఫిర్యాదుదారులు రెవిన్యూ అధికారులకు ఇచ్చి వారి పని భారాన్ని తగ్గించడం హర్షనీయమన్నారు. ఇక ఎంతమాత్రం ఆలస్యం చేయకుండా రెవిన్యూ అధికారులు చర్యలు తీసుకోవాల్సిన సమయం అసన్నమైందని భూకబ్జాలు వాటిపై వస్తున్న ఆరోపణలు ఫిర్యాదులను సత్వరమే స్పందించాలని కోరారు. భూ ఆక్రమణల ద్వారా అక్రమించుకున్న ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని తిరిగి ప్రభుత్వ ఆస్తులను యాధాతదంగా కొనసాగించాలన్నారు. ఈ మొత్తం వ్యవహారాన్ని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని, తరువాత ఏం జరుగుతుందోనని ఆసక్తి చూపిస్తున్నారన్నారు. ఫిర్యాదుదారులు వాళ్ల పని వారు చేశారని, ఇక చేయాల్సిందల్లా రెవిన్యూ అధికారులు మాత్రమేనని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి మదిలో ఉన్న సంపద సృష్టి కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు భాగస్వామ్యం అవ్వాలని, ప్రభుత్వ ఖజానాకు తోడ్పాలని కోరారు.

మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి: ఎస్ఐ

విశాలాంధ్ర-కవిటీ: విద్యార్థులు మత్తుపదార్థాలు, అసాంఘిక కార్యకలాపాలకు, మాధ్యమాలకు దూరంగా ఉండాలిని ఎస్సై రవివర్మ అన్నారు. ఈ మేరకు గురువారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వాటిపై అవగాహన కల్పించారు. విద్యార్థులతో ఏర్పాటు చేసిన ఈగల్ టీంను పరిచయం చేసారు. విద్యార్థి దశలోనే క్రమశిక్షణతో ఉంటూ, సెల్ఫోన్ వినియోగాన్ని తగ్గించుకుంటూ చదువుపై దృష్టి సారించాలని కోరారు. ఇటీవల వాటిని వినియోగించడం వలన భావోద్వేగాలకు లోనై క్షణికావేశంలో ఆత్మహత్యలకు విద్యార్థులు పాల్పడుతున్నారని ఇలా చేసి జీవితాన్ని పాడుచేసుకోరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో ధనుంజయ మజ్జి, హెచ్ఎం బి.మల్లేశ్వరరావు, లింగరాజు ప్రసాద్ పట్నాయక్, ఏఎస్ఐ కూర్మారావు, ఉపాధ్యాయులు జానకిరావు, వెంకటరావు, వాసుదేవరావు, అరుణ కుమారి, గిరిబాబు, భగవతి కృష్ణ శర్మ, జి.ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

పరికరాలు రైతులకు అందుబాటులో ఉండాలి

విశాలాంధ్ర-కవిటి: కస్టమ్స్ హైరింగ్ సెంటర్స్‌కు ప్రభుత్వం అందించిన వ్యవసాయ పరికరాలను రైతులకు అందుబాటులో ఉండాలని ఏవో పిరియ. శ్రీదేవి అన్నారు. ఈ మేరకు గురువారం మండలం లోని బెలగాం, డీజీ పుట్టుగ, కవిటి-2, బొరివంక, మాణిక్యపురం గ్రామాలో కస్టమ్ హైరింగ్ సెంటర్లలో ఉన్న పనిముట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అవమైన పరికరాలను రైతులకు తక్కువ ధరకు అద్దెకు ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రైతులు, ఆయా గ్రామాల వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని బెజ్జిపుట్టుగ పంచాయతీలో గల బొగిడియాపుట్టుగలో పంచాయతీ నిధులు రూ.3 లక్షలతో నిర్మిస్తున్న సిమెంటు రోడ్డు పనులకు సర్పంచ్ ఎస్పీ. నారాయణ స్వామి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ నిధులు గ్రామాల అభివృద్ధికి కేటాయిస్తుమని, ప్రజల అవసరాలు మేరకు సీసీ రోడ్లు వేస్తామని తెలిపారు. గ్రామాలలో మౌలిక వసతులు కల్పనకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపిపి కర్రి గోపయ్య, ఉప సర్పంచ్ బి.మంగమ్మ, ఎస్పీ ప్రవీణ్,భవానిస్వామి,చందు,కృష్ణ, ముకుంద తదితరులు పాల్గొన్నారు.

సర్వేపల్లి రాధాకృష్ణకు ఘన నివాళులు

విశాలాంధ్ర-కవిటి: మండల కేంద్రమైన కవిటి శ్రీ కళ్యాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ప్రిన్సిపాల్ పండి బిందు మాధవి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికే ఆయన వన్నె తెచ్చారని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులు సంతోష్ సర్వేపల్లి యొక్క జీవితం,ఉపాధ్యాయ వృత్తి అతనికి శిష్యులు చేసినటువంటి సత్కారాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డాక్టర్.కుమార్ నాయక్‌కు కందుకూరి అవార్డు

విశాలాంధ్ర-పలాస: తెలుగు నాటక రంగ దినోత్సవం సందర్భంగా నాటక రంగంలో విశేష సేవలు అందించిన, నిష్ణాతులైన కళాకారులకు రాష్ట్ర ప్రభుత్వం అవార్డులు ప్రధానం చేశారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో బుధవారం రాత్రి జానపద కళా రంగం కు విశేషంగా కృషి చేసిన పలాస కు చెందిన డాక్టర్.కుమార్ నాయక్ కు పదివేల రూపాయల నగదు తో పాటు ప్రశంసా పత్రం, రానుపోను ప్రయాణ చార్జీలు, సాంస్కృతిక, సినిమా ఆటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ , నాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ హిమంసు శుక్ల(ఐ.ఏ.ఎస్.), ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, అవార్డ్స్ ఎంపిక కమిటీ చైర్మన్ బొర్ర సాయి మాధవ్ చేతుల మీదుగా అందుకున్నారు.నటుడిగా, దర్శకుడుగా, సందర్భోచిత రచయితగా, వ్యాఖ్యాతగా ,న్యాయ నిర్ణేతగా, నాటక రంగానికి సేవలు అందిస్తున్నందుకు అవార్డు కు కుమార్ నాయక్ ఎంపికయ్యారు.

అంగన్వాడి కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలి



విశాలాంధ్ర-మందస: మండలంలో గల అంగన్వాడి కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలని, కేంద్రాలకు వస్తున్న చిన్నారులకు పూర్తిస్థాయిలో పౌష్టికాహారం అందించాలని స్త్రీ మరియు శిశు సంక్షేమ సాధికారిత అధికారిణి బి.శాంతిశ్రీ మరియు నోడెల్ అధికారిణి మణి అన్నారు. గురువారం మందస ఐ.సి.డి.యస్ ప్రాజెక్ట్ సందర్శించారు. పీఎం జన్ మన్ కింద మంజూరైన సవర రాజపురం , దాల్ సరి అంగన్వాడి కేంద్రాలను అలాగే బుడంబో, బొందికారి అంగన్వాడి కేంద్రాలు సందర్శించారు. బొందికారి అంగన్వాడి కేంద్రం లో తల్లులు గ్రామస్తులతో సమావేశం నిర్వహించి పోషణ పక్వాడా కార్యక్రమం (పౌష్టికాహారం తో కూడిన ఆహారపదార్థాలు గర్భిణి,బాలింతలు మరియు పిల్లలు ఎదుగుదల) నిర్వహించారు. అనంతరం గృహాలను, ప్రాజెక్ట్ కార్యాలయం సందర్శించి ఆఫీస్ కార్యాలయం సిబ్బందితో సమావేశం నిర్వహించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి వసుంధర దేవి, సూపర్ వైజర్లు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ రుణాలు సైట్ ప్రారంభం

విశాలాంధ్ర-పలాస: ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఆర్థిక రుణాలు పొందేందుకు అర్హులైన వారు దరఖాస్తులు చేసుకునేందుకు సైట్ ఆన్ లైన్ ప్రారంభమైనదని గురువారం నుండి మే 10 వరకు ఆన్ లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చని మున్సిపల్ కమిషనర్ నడిపెన రామారావు తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ లబ్ధిదారుడు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారై ఉండాలని, కుల ధృవీకరణ పత్రం కలిగి ఉండాలన్నారు. లబ్ధిదారుల వయోపరిమితి 21 నుంచి 50 ఏళ్ల వరకు అర్హులని లబ్ధిదారుడు దారిద్ర్యరేఖకు దిగువన (బిపిఎల్) కేటగిరీ కింద ఉండాలన్నారు. స్వయం ఉపాధి పథకాల రవాణా రంగానికి లబ్ధిదారుడు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని లబ్ధిదారునికి జనరిక్ ఫార్మసీ పథకాలకు డి.ఫార్మసీ/ బి.ఫార్మసీ/ ఎం.ఫార్మసీ ఉండాలన్నారు.

ట్యాంకర్ ద్వారా మంచినీరు సక్రమంగా పంపిణీ జరగాలి

విశాలాంధ్ర-పలాస: పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో ఏర్పడిన మంచినీటి ఎద్దడి తీవ్రత దృష్ట్యా ట్యాంకర్ల ద్వారా సక్రమంగా పంపిణీ జరగాలని మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో నీటి సరఫరాపై ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది మరియు కాంట్రాక్టర్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ట్యాంకర్ల ద్వారా పంపిణీ జరుగుతున్న మంచినీరు ప్రతి ఇంటికి సక్రమంగా అందేటట్లు చూడాలని, ఇందులో ఎలాంటి అవకతవకలు, పొరపాట్లు జరిగినా సహించేది లేదని హెచ్చరించారు. అలాగే ట్యాంకర్ ద్వారా నీటిని పంపిణీ చేసే సమయాన్ని ప్రతి ఉద్యోగి కూడా ఖచ్చితంగా పాటించాలని అన్నారు. ఈ సమావేశంలో మంచినీటి సరఫరా కై ఏర్పాటు చేసిన ప్రత్యేక బృంద పర్యవేక్షణ అధికారులు, లైజనింగ్ అధికారులు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది, ట్యాంకర్ల డ్రైవర్ లు, మంచినీటి సరఫరా కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సాధించే సంకల్పం ఉండాలి

వ్యక్తిత్వ వికాస నిపుణుడు జాయి బి హాన్స్

విశాలాంధ్ర-నరసన్నపేట: విద్యార్థుల్లో అనుకున్న లక్ష్యాలపై సాధించే సంకల్పం ఉండాలని, అలాంటప్పుడే వాటిని చేరుకోవటం సులభతరమవుతుందని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు జాయి బి హాన్స్ అన్నారు. గురువారం స్థానిక పద్మావతి జూనియర్ కళాశాలలో కెరీర్ కౌన్సిలింగ్‌లో భాగంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ విద్య, విజ్ఞానంతో పాటు సామర్థ్యం, నైపుణ్యాలను పెంపొందించుకున్నప్పుడే యువతకు ఉజ్వల భవిష్యత్తు సుసాధ్యమవుతుందని తెలిపారు. జీవితాలను విచ్ఛిన్నం చేసే డ్రగ్స్, మత్తు పధార్థాల పట్ల యువత జాగృతి వహించి, మానవీయతా ధృక్పధంతో తమ జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. అనంతరం కళాశాల డైరక్టర్, సిహెచ్.దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఎంతో శ్రమతో బిడ్డల ఉన్నతిని అకాంక్షించే తల్లితండ్రుల కలలను సాకారం చేసే దిశగా యువతీ, యువకులు ముందడుగు వేసి, ఉత్తములుగా ఈ సమాజంలో ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎ.ఓ, మెండ మోహన్‌దాస్ నాయుడు, డీన్, ఎస్.రామకృష్ణ, విధ్యార్థులు పాల్గొన్నారు.

ఉజ్వల భవిష్యత్తుపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-హిరమండలం: ఓ విద్యార్థి నీ ఉజ్వల భవిష్యత్తుకు నీవే బీజం అని మోడల్ హెల్త్ కౌన్సిలర్ ఎ.ప్రకాష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం హిరమండలం కేజీబీవీ స్కూల్‌లో ప్రిన్సిపాల్ ఎస్.కృష్ణవేణి ఆధ్వర్యంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థి నిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శ్రీకాకుళం జిల్లా సర్వ శిక్ష అభియాన్ ఎ పి సి డా. శశి బూషన్, జిసిడిఓ ఎస్.నీరజ ఆదేశాల మేరకు హిరమండలం కేజీబీవీ పాఠశాలలో ఆమదాలవలస, కొత్తూరు, బూర్జ, ఎల్ఎన్ పేట, హిర మండలం మండలం లకు చెందిన ఇటీవల 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థినిలకు ఉజ్వల భవిష్యత్తు పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హిరమండలం కేజీబీవీ ప్రిన్సిపాల్ సంపతిరావు కృష్ణ వేణి మాట్లాడుతూ ఏదైనా సాధించాలంటే విద్యలో టాలెంట్‌తో పాటు వినయ విధేయతలు, క్రమశిక్షణ విద్యార్థులకు ఎంతో అవసరం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు, ఉపాధ్యాయునిలు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వర్గ సమస్యలు పరిష్కారానికి ఐక్య పోరాటాలే మార్గం

విశాలాంధ్ర - పలాస: ప్రభుత్వ విధానాల కారణంగా కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి కార్మిక వర్గ ఐక్య పోరాటాలే సరైన మార్గమని పలువురు వక్తలు అన్నారు. గురువారం కాశీబుగ్గ అక్షర కళాశాల ఆవరణలో సీఐటీయూ పలాస మండల కమిటీ ఆధ్వర్యంలో కార్మిక సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎన్ గణపతి, వివిధ కార్మిక సంఘాల నాయకులు యం లావణ్య, బి నిర్మల, పి భూదేవిలు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల కనీస హక్కులు కాలరాస్తూ కార్పొరేట్లకు దోచిపెడుతున్నాయని అన్నారు. ఎనిమిది గంటల పని దినం స్థానంలో పది గంటలు, పన్నెండు గంటలు పని చెయ్యాలని కార్పొరేట్లు కొత్త నినాదం అందుకుంటే ప్రభుత్వాలు వారికీ వంతపాడడం ఆశ్చర్యంగా ఉందన్నారు. కార్మికుల హక్కుల సాధనకు, ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మే 20న దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మెకు సిద్ధం అవుతున్నారని, కార్మిక వర్గం ఈ సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో కాష్యూ యూనియన్ నాయకులు అంబటి ఆనందరావు, అంగన్వాడీ యూనియన్ నాయకులు పి పద్మావతి,భవాని, యస్ నిర్మల, మధ్యాహ్నం భోజన పథకం కార్మిక సంఘం నాయకులు వై.మనమ్మ, పుణ్యావతి, ఆశ యూనియన్ నాయకులు పి.పార్వతి, యస్ లలిత,ఎన్ ద్రౌపది,యల్.పుణ్యావతి, స్కూల్ స్వీపర్స్ యూనియన్ నాయకులు బి.స్వాతి పాల్గొన్నారు.

సీఐటీయూ మండల కన్వీనర్‌గా లావణ్య

మండల కన్వినింగ్ కమిటీని సభ్యులు కార్యవర్గంలో ఏర్పాటు చేసుకున్నారు. మండల కన్వినర్ గా యం లావణ్య, కమిటీ సభ్యులుగా ఎ.ఆనందరావు, బి.శశిరేఖ, ఐ.యజ్ఞ, బి.నిర్మల, యస్.లలిత, బి.తిరుపతి, కె.వెంకటి, టి.సింహాద్రి, బి.స్వాతిలతో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కల్తీ ఆహారానికి యువత దూరంగా ఉండాలి

విశాలాంధ్ర-నరసన్నపేట: కల్తీ ఆహారానికి నేటి యువత దూరంగా ఉండాలని ఆహార కల్తీ నిరోధక జిల్లా అధికారి, రత్నం అన్నారు. ఏ.ఐ.వై.ఎఫ్ 17వ జాతీయ మహాసభల సంధర్భంగా గురువారం స్థానిక రాజా వేణుగోపాల్ ప్రైవేట్ ఐ.టి.ఐ కళాశాలలో కల్తీ ఆహారం-ప్రజా ఆరోగ్యంపై ప్రభావం అనే అంశంపై సదస్సు

నిర్వహించారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు, సంతోష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సదస్సులో ఆహార కల్తీ నిరోధక జిల్లా అధికారి, రత్నం ఐటిఐ విధ్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆహార ధాన్యాల నుండి పప్పు దినుసులు వరకూ ప్రతీ చోటా కల్తీ జరుగుతుందని, హొటళ్ళలో, దాభాలలో తినే ఆహారంపై రంగుల రూపంలో ఉన్న రసాయనాలను కలుపుతున్నారని, దీనివలన పలు రకాల వ్యాధులు సంక్రమిస్తున్నాయని తెలిపారు. అలాగే వేసవి కాలంలో పళ్ళ రసాలలో ఐస్ కలుపుతున్నారని, ఈ ఐస్ కలుషితమైన నీరుతో తయారుకావటంతో మనిషి రోగాల బారిన పడుతున్నారని, వీటిని యువత వ్యతిరేకించాలని కోరారు.

కేన్సర్ కారణమైన ప్లాస్టిక్‌ను వ్యతిరేకించాలి-డా. గణేష్

నేటి సమాజంలో కేన్సర్ వ్యాధి త్వరితగతిన ప్రబలుతుందని, కేన్సర్ కారణమైన ప్లాస్టిక్‌ను ప్రతీ ఒక్కరూ వ్యతిరేకించాలని ప్రముఖ వైద్యులు, డా.పొన్నాడ గణేష్ అన్నారు. గురువారం ఏఐవైఎఫ్ నిర్వహించిన సదస్సులో మాట్లాడుతూ కళాశాలల్లో చదివే విధ్యార్థినీ, విధ్యార్థులు ఇంటిలో తయారుచేసిన ఆహారం కంటే, ఆరుబయట విక్రయించి ఆహారం పట్ల మక్కువ చూపుతున్నారని అన్నారు. రోడ్లపై విక్రయించే ఆహారం తినటం వలన కొద్దిరోజుల్లోనే మనుషులు ఆజీర్ణం, అపెండీసైటిస్, కడుపు నొప్పులతో బాధ పడుతున్నారని తెలిపారు. అలాగే పానీపురి, నూడిల్స్ తినే యువత ఎక్కువగా ఆసుపత్రులకు వస్తున్నారని, ఫాస్ట్ ఫుడ్ పేరుతో చైనా సాల్ట్, గొడ్డు కారం, రంగులు, మరిగిన నూనెలతో తయారు చేసే ఆహారాన్ని యువత తినకూడదని సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, కొన్న శ్రీనివాసరావు, ఐటిఐ ప్రిన్సిపాల్, నాగేశ్వరరావు, ఏఐవైఎఫ్ నాయకులు, అరవింద్, వాసు, క్రాంతి, వేణు, రాజారావు, విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఎస్సీ ఉప వర్గీకరణకు క్యాబినెట్ ఆమోదం హర్షణీయం

ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

విశాలాంధ్ర-నరసన్నపేట: దళితుల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని మరోసారి ముఖ్యమంత్రి, చంద్రబాబునాయుడు రుజువు చేశారని, ఎస్సీ ఉప వర్గీకరణకు క్యాబినేట్ ఆమోదం తెలపటం హర్షణీయమని ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి అన్నారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో రాజీవ్ రంజాన్ మిశ్రా ఇచ్చిన నివేదికపై మంత్రుల కమిటీ ఇచ్చే నివేదికపై క్యాబినేట్ చర్చిందని, దీనిప్రకారం 200పాయింట్లు రాష్ట్ర రోస్టర్ అమలుకు నిర్ణయించిందన్నారు. త్వరలో విడుదల చేయనున్న డిఎస్సీ నోటిఫికేషన్‌తోనే విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు సమానంగా అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఎస్సీ వర్గీకరణ క్రింద గ్రూప్-1లో 12ఉప కులాలకు 6.5శాతం, గ్రూప్-3లో 29ఉప కులాలకు 7.5శాతం రిజర్వేషన్లు అమలయ్యేలా క్యాబినేట్ ఆమోదం తెలిపిందన్నారు. అన్ని జిల్లాల్లో ఈ ఆర్డినెన్స్ అమల్లోకి వస్తుందని, దళితులు, గిరిజనులకు, ఎస్‌సి, ఎస్‌టిలను గుర్తించి, సమాన అవకాశాలను అందించే లక్ష్యంతో రాజ్యాంగంలోని ఆర్టికల్ 16/4తో రిజర్వేషన్లు తీసుకొచ్చిందని తెలిపారు.

బ్యాంక్ పీఓకు సంస్కారభారతి సత్కారం

విశాలాంధ్ర-సోంపేట: సంస్కారభారతి విద్యాసంస్థల్లో చదువుకుని యూనియన్ బ్యాంక్ పీఓగా ఎంపికైన అల్లు సాత్విక్‌ను కళాశాలలో సంస్కారభారతి యాజ మాన్యం గురువారం ఘనంగా సత్కరించారు. హైస్కూల్, జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజ్ స్థాయిలలో సంస్కారభారతిలోనే చదువుకుని ఉన్నత స్థానానికి ఎదిగిన సాత్విక్ ఎంతో మందికి ఆదర్శప్రాయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ దేవరాజు, ప్రిన్సిపాల్ శ్రీరామ్, కవిబాబు, మధుబాబు, భీమారావు, ఏఓ పాపారావు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

శివాలయంలో తాబేలును తిలకిస్తున్న విద్యార్థులు

విశాలాంధ్ర-జలుమూరు: మండల కేంద్రంలో సారవకోట లో శతాబ్దాల చరిత్ర కలిగిన శ్రీ ఉమాత్రలోకేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో కాలం గడుపుతున్న తాబేలును పలు గ్రామాల విద్యార్థిని విద్యార్థులు గురువారం తిలకించి ఆనంద వ్యక్తపరిచారు. కూర్మ అవతారంగా భాగంగా దీనిని పెద్దలు ఆలయానికి వచ్చే భక్తులు ప్రత్యేకంగా నమస్కారాలు చేస్తూ అరటిపండు ప్రసాదాలను అందజేస్తుంటారు. కొన్ని దశాబ్దాలుగా ఇక్కడ కాలం గడుపుతున్న తాబేలుకు కొందరు భక్తులు నిరంతరం ఆకుకూరలు తెచ్చి అందజేస్తుంటారు. విష్ణు అవతారాల్లో ఒక భాగమైన కూర్మావతంగా భక్తులు భావిస్తుంటారు.

మార్కులు ఒక్కటే ముఖ్యం కాదు విద్యార్థులకు...

ఎంఈఓ ఎంవి రమణ సూచన

విశాలాంధ్ర-జలుమూరు: విద్యార్థులు జీవితంలో పరీక్షలు మార్కులు ముఖ్యం కాదని ఇంకా ఎన్నో సాధచవచ్చని రాష్ట్ర సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో త్వరలో 10వ తరగతి ఫలితాలు విడుదల కానున్నందున మండల కేంద్రం కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు మండల విద్యాశాఖ అధికారి మద్దు వెంకటరమణ బాలికలకు పలు సూచనలు ఇచ్చారు. పరీక్షల్లో ఒకసారి తప్పినంత మాత్రాన జీవితంలో అన్నీ కోల్పోయినట్లు కాదని పరీక్షల్లో ఉత్తీర్ణులు కాలేకపోయినా ఎందరో వ్యక్తులు జీవితంలో ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి 2 కే భూలక్ష్మి, ప్రిన్సిపాల్ అరుణ నాయుడు, పాఠశాల సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

వంజంగి సచివాలయాన్ని సందర్శించిన ఎంపీడీవో

విశాలాంధ్ర -ఆమదాలవలస: సచివాలయం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందజేయాలని ఎంపీడీవో ఎస్.వాసుదేవరావు తెలిపారు. ఆమదాలవలస మండలం వంజంగి గ్రామ సచివాలయాన్ని శుక్రవారం సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. వర్క్ ఫ్రమ్ హెామ్, హౌస్ హెెల్డ్ జియో కో ఆర్డినేట్స్‌ను ఇంటింటా వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. రైస్ కార్డు ఈకేవైసీ చేయించుకోవాని లబ్ధిదారుల జాబితా ఆధారంగా వారిని గుర్తించి వేయించే చేయించుకు నేలా అవగాహన కల్పించాలన్నారు. మన మిత్ర వాట్సప్ సర్వేసెస్ గురించి ప్రభుత్వం విశేష సేవ లను సులభంగా అందజేస్తుందని, దీనిపై గ్రామా ల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. ఇంటి వద్ద నుంచే ఫోన్ ద్వారా సులభంగా ప్రభుత్వ సేవలు, ధ్రువపత్రాలు పొందదానికి వీలుకలుగు తుందన్నారు. సచివాలయ సిబ్బంది నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ పరిశీలనలో సచి వాలయ సిబ్బంది ఉన్నారు.

న్యాయసేవలు అందరికీ అందాలి

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సన్యాసినాయుడు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: న్యాయసేవలు అందరికీ అందాలని, ఖైదీలు తమ హక్కులను తెలుసుకుని, సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఆర్. సన్యాసినాయుడు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, ఆదేశాలతో, చైర్మన్-కమ్-జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా సూచనల మేరకు, ఆయన గురువారం ఆంపోలు వద్ద ఉన్న జిల్లా జైలును సందర్శించారు. ఈ సందర్భంగా ఖైదీలతో మాట్లాడిన ఆయన, సత్ప్రవర్తన ప్రదర్శించాలన్న దిశగా సూచనలు ఇచ్చారు. న్యాయవాదుల సహాయం లేని ఖైదీలకు ప్రభుత్వ న్యాయవాదుల సేవల గురించి వివరించి, బెయిల్ పిటిషన్లు ఎలా దాఖలు చేయాలో అవగాహన కల్పించారు. ఖైదీల ఆరోగ్య పరిస్థితులు, ఆహార నాణ్యతను పరిశీలించి, జైలు పరిసరాలను పరిశీలించి సంబంధిత అధికారులకు తగిన సూచనలు అందజేశారు. అంతేగాక, రానున్న జాతీయ లోక్ అదాలత్‌లో క్రిమినల్, సివిల్ కేసులను రాజీద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. జిల్లా న్యాయస్థానాలన్నింటిలో ఇది నిర్వహించనున్నందున, ఖైదీలు, ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ జి. ఇందిరా ప్రసాద్, జైలర్ దివాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యకు ప్రభుత్వ పాఠశాల భరోసా.

విశాలాంధ్ర-కవిటి: నాణ్య మైన విద్యకు ప్రభుత్వ పాఠశాలలో బాసటగా నిలుస్తున్నాయని ప్రధానో పాధ్యాయురాలు శాంతి అన్నారు. ఈ మేరకు గురువారం కపాసుకుద్దీ పంచాయితీ పరిధిలో ఎన్రోల్మెంట్ డ్రైవ్ ను పాఠశాల సిబ్బందితో కలిసి ఆమె నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వము అన్ని విద్యా వసతులు సౌకర్యాలు కల్పిస్తున్నదని, ఉచిత ఏకరూప దుస్తులు, స్కూల్ బ్యాగు, టెస్ట్ బుక్స్, రుచికరమైన మధ్యాహ్న భోజనం, రాగి జావ విద్యార్థులకు అందుబాటులో ఉంచిందని దాన్ని వినియోగించుకొని విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశాలు పొందాలని అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముత్యాల పేటలో ఆరు నుండి పది తరగతులలో ప్రవేశాలు పొంది నాణ్యమైన విద్య పొందాలని ఇంటింటా తిరిగి తల్లిదండ్రులకు తెలిపారు. పాఠశాలలో సైన్స్ ల్యాబ్, ఐఎఫ్పి పానెల్ బోర్డ్స్ ద్వారా డిజిటల్ విద్య అందించబడుతున్నదని, అనుభవజ్ఞులైన సబ్జెక్టు ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఆనింగి నాగేశ్వరరావు, కింజరాపు రామకృష్ణ, మొర్రి గోపి, సిఆర్ఎంటి పొల్లాయి హేమారావు,విద్యా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

భిలాయి లో తెలుగు నాటకం పరిస్థితి దయనీయం... : వక్తల ఆవేదన

విశాలాంధ్ర-పలాస: చత్తీస్ ఘడ్ రాష్ట్రం భిలాయ్‌లో తెలుగు నాటకం పరిస్థితి దయనీయంగా ఉందని, కొత్త తరానికి తెలుగు రాకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందని వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రముఖ నాటక కళాకారులు, సాహిత్యకారులు జయంతి, వర్ధంతులను నిర్వహించి స్థానిక తెలుగు వారిలో నాటక కళ, సాహిత్యం పట్ల ఆసక్తి పెంచాలన్న లక్ష్యంతో ప్రవాసాంధ్ర ప్రజా నాట్య మండలి ప్రతి ఏటా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. ప్రముఖుల సంఘసంస్కర్త, తొలి నాటకకర్త కందుకూరి వీరేశలింగం జయంతిని పురస్కరించుకుని ప్రవాసాంధ్ర ప్రజానాట్య మండలి, భిలాయి ఆధ్వర్యంలో సెక్టార్ 1 నెహ్రూ సాంస్కృతిక భవనం ప్రాంగణంలో గురువారం తెలుగు నాటక దినోత్సవం జరుపుకున్నారు. ముందుగా జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వక్తలు మాట్లాడుతూ కొత్తవారిని కళాకారులుగా తయారు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా భాష బ్రతికుంటేనే మన సంస్కృతీ, సంప్రదాయాలు సజీవంగా ఉంటాయన్నారు. మాతృ భాషను బ్రతికించుకోవలసిన బాధ్యత తెలుగువాడైన ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. బయట మనం ఎలాగూ స్థానిక భాషలో మాట్లాడతాం గనుక, మన ఇంట్లో మాత్రం మనం తప్పని సరిగా తెలుగులోనే మాట్లాడాలని కోరారు. మాతృ భాషను మరచి పోతే జన్మనిచ్చిన అమ్మను మరచిపోయినట్టేనని అన్నారు. ఈ కార్యక్రమంలో నటులు, దర్శకులు, రచయిత, నాటక గుణ నిర్ణేత లండ రుద్ర మూర్తి, వర్ధమాన కవి వి.అప్పారావు, కవి బి.కె.దీవానా, ఎం.ధర్మారావు, ఏనయ్య, ఎల్.చైతన్య, కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ ప్రవేశాలపై ప్రభుత్వం నిర్ణయాలు వేగంగా తీసుకోవాలి

విశాలాంధ్ర-టెక్కలి: రాష్ట్రంలో డిగ్రీ కళాశాలల ప్రవేశాల విషయంలో ప్రభుత్వం నిర్ణయాలను వేగంగా తీసుకోవాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిగిలిపల్లి మదన్ కుమార్ గురువారం కోరారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ డిగ్రీ స్థాయిలో ఒక మేజర్ లేదా రెండు మేజర్ల ను ఉంచాలన్న విషయంపై ప్రభుత్వం ఒక కమిటీని వేసి, ఆ కమిటీ సమావేశం నిర్వహించి పది రోజులు కావస్తున్నా, ఇంకా ఎటువంటి నిర్ణయాన్ని ప్రకటించక పోవటాన్ని ఏబీవీపీ నిరసిస్తుందని ఆయన అన్నారు. మేజర్ల విధి విధానాలపై కమిటీ యొక్క నివేదిక ను వెంటనే బహిరంగ పరచాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుందని అన్నారు. అధికారులు సమన్వయ లోపం వల్ల ఇన్ని రోజులుగా కమిటీ నివేదిక రాలేదని,విద్యార్థి లోకం భావిస్తుందని ఆయన ఆరోపించారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ వెంటనే ఈ విషయాన్ని పరిశీలించి తగు నిర్ణయాన్ని వెంటనే తీసుకోని విద్యారంగంలో ఏర్పడిన గందరగోళాన్ని నివారించవలసిందిగా ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది అన్నారు. ఇంజనీరింగ్ అడ్మిషన్లతో ముడి పెట్టకుండా, డిగ్రీకళాశాలలో అడ్మిషన్ల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని, జూలై మొదటివారం కల్లా మొదటి డిగ్రీ విద్యా సంవత్సరాన్ని ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం ఉచిత సీట్లకు దరఖాస్తులకు ఆహ్వానం

విశాలాంధ్ర-కంచిలి: ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నుండి విడుదలైన ప్రైవేట్ పాఠశాలల్లో ఒకటవ తరగతి ప్రవేశాలలో 25 శాతం ఉచితంగా ధరకాస్తు చేసుకోవచ్చు అని మండల విద్య అధికారులు ఎం ఈ ఓ 1 శివరామప్రసాదు మరియు ఎం ఈ ఓ 2 చిట్టిబాబు పత్రిక ప్రకటనలో తెలిపారు. అలానే ఈ దరఖాస్తు ని చేసుకొనే విధానాన్ని కూడా తెలిపారు. దరఖాస్తు నీ మే 15 వ తేదీ వరకు %హ్ట్రజూ://ఎంవ.ఖజూ.న్రశీజ ఱఱ% అనే వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు అని అన్నారు.ఏవైనా సందేహాలు కోసం 18004258599 టోల్ ఫ్రీ నెంబర్ ఆధారం గా తెలుసుకోవచ్చు అని అన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి కావాల్సిన ధ్రువపత్రాలు తల్లిదండ్రుల ఆధార్ కార్డులు అలానే ఓటర్ గుర్తింపు కార్డులు,రేషన్ కార్డు,భూమి హక్కు పత్రం , విద్యుత్తు బిల్, అలానే పిల్లల వయసు ధృవీకరణ పత్రం తప్పనిసరిగా ఇవ్వాలి అని అన్నారు.అలానే వయస్సు మార్చ్ 31 నాటికి 5 సంవత్సరాలు ఉండాలి అని అన్నారు. ఈ సీట్లను లాటరీ ద్వారా తీస్తారు జూన్ 2 న మొదటి విడతగా అలానే జూన్ 6 న రెండవ విడత గా ప్రవేశాలు తీసుకుంటారు అన్నారు.

బాధిత కుటుంబ సభ్యులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర -ఆమదాలవలస: ఆమదాలవలస నియోజకవర్గం లో పలువురు లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు గురువారం ఆమదాలవలస శాసన సభ్యులు, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవి కుమార్ సతీమణి పొందూరు మాజీ ఎంపీపీ కూన ప్రమీలమ్మ అందజేశారు. ఆమదాలవలస మండ లం లో తోటాడ గ్రామం బుడుమూరు మల్లేశ్వరరావు కుటుంబానికి 77,517 రూపాయలు, ఆమ దాలవలస మండలం లో తురక పేట గ్రామం మొ య్యి బాలాజీ కుటుంబానికి 6 లక్షలు, సరుబుజ్జిలి మండలం తెలికి పెంట గ్రామం లో చెంచల లక్ష్మి కుటుంబానికి 4.5 లక్షల చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో గోవిందరావు, శెట్టి పద్మావతి, బుడుమూరు సీతారాం, రాజు తదితరులు ఉన్నారు.

మోడల్ స్కూల్ విద్యార్థులకు ఘన సన్మానం

విశాలాంధ్ర-కంచిలి: కంచిలి మండలం ఎంఎస్ పల్లి మోడల్ స్కూల్ విద్యార్థులకు కంచిలి మండలం అధికారులు ఘనంగా సత్కరించారు. ఇటీవల కాలం లో విడుదలైన ఇంటర్మీడియట్ రిజల్ట్ లో బైపైసీ లో కంచిలి మండలంలో అత్యధిక మార్కులు 971/1000 సాధించిన అల్లు స్పందన కు దుశ్శలువ తో సత్కరించి ఘనంగా సత్కరించారు. ఈ కార్య్రమంలో ఎంపీపీ పైలా దేవదాసు రెడ్డి మాట్లాడుతూ రైతు బిడ్డ ఇంతటి ఘన విజయం సాధించి మోడల్ కాలేజీ కి మంచి పేరు తెచ్చుకున్న విద్యార్థులకు చూస్తుంటే చాలా గర్వంగా ఉంది అని పేర్కొన్నారు. అలానే 950 మార్కులకు పైబడిన విద్యార్థినులకు కూడా సత్కరించారు. ఈ కార్య్రమంలో ఎంఈఓ శివరామప్రసాదు మరియు ఎంపిడిఓ తో మండల నాయకులు. స్థానికులు పాల్గొన్నారు.

అమరావతి ఒక రియల్ వెంచర్

- అమరావతి నిర్మాణం ద్వారా దోపిడీకి తెరలేపారు

- మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు

విశాలాంధ్ర-శ్రీకాకుళం: రాష్ట్ర అభివృద్ధి అన్ని ప్రాంతాల్లో జరగాలి తప్ప ఒక్క అమరావతిని అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ఖజానా నుండి వేల కోట్లు కేటాయించడం దారుణమని, అమరావతి ఒక రియల్ ఎస్టేట్ వెంచర్ అని మాజీ మంత్రి, వైసీపీ డాక్టర్స్ సెల్ అధ్యక్షులు డా. సీదిరి అప్పలరాజు విమర్శించారు. స్థానిక పెద్దపాడు వద్ద ఉన్న వైసీపీ కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని రంగాలు అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రభుత్వం నిధులన్నీ అమరావతి పైనే కుమ్మరించి మిగిలిన ప్రాంతాల అభివృద్ధి గాలికి వదిలేసిందన్నారు. అమరావతి నాటి రోజుల్లో నే రూ.43 వేల కోట్లు వృధా చేశారని, ఇప్పుడు లక్ష కోట్ల అవసరమని అప్పుల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరగడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ప్రజలు ఇచ్చిన పదవిని అడ్డు అడ్డుపెట్టుకొని అమరావతి పేరుతో దోపిడీకి ప్రభుత్వం తెరలేపుతుందని విమర్శించారు. పది నెలల కూటమిపాలనలో ఇంత దారుణంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దిగజారుస్తుంటే మేధావుల సైతం నోరు మెదపకపోవడం విచారకరమన్నారు. 16వ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్, మెంబర్లకు సీఎం వినతి పత్రం ఇచ్చి అమరావతికి రూ. 75500 కోట్లు కావాలని కోరుతున్నారని, రూ.31 వేలు కోట్లు ప్రపంచ బ్యాంకు, ఇతర బ్యాంకులు అప్పులు ఇ న్ా ్త యి ్ ు ని చెప్పుకుంటున్నారన్నారు. అమరావతి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వాలన్న విషయం కూడా ఫైనాన్స్ కమిషన్ వద్ద, కేంద్రం వద్ద చెప్పుకునే చంద్రబాబు రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగినట్లు అందువల్లే అప్పులు తెచ్చుకోలేని పరిస్థితిలో ఉన్నామని భ్రమలు కల్పిస్తున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు చేయకుండా ఆర్థిక పరిస్థితి పేరిట ప్రజల దృష్టి మళ్లించేందుకు రాష్ట్ర అభివృద్ధి అమరావతి నిర్మాణం తోనే అని భ్రమను కల్పించేందుకు తాపత్రయం పడుతున్నారని విమర్శించారు. పార్లమెంట్ కంటే ఎక్కువ ఖర్చు చేసి తాత్కాలిక అసెంబ్లీ భవనం కట్టారని అన్నారు. మింగడానికి మెతుకులు లేవంటే మీసాలకు సంపంగి నూనెల బాబు తీరు ఉందని విమర్శించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, పారిశ్రామిక ప్రగతి, స్థానిక సంస్థల బలోపేతం, అన్ని రంగాల అభివృద్ధితో పాటు, సామాన్యులకు కొనుగోలు శక్తి పెరగాలని ఉద్దేశంతో గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం అన్ని ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని, చంద్రబాబు నాయుడు ప్రజలకు తప్పుదోవ పట్టించుకోవడం మాని ప్రజా సంక్షేమానికి కృషి చేయాలని కోరారు.

గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం : మంత్రి అచ్చెన్న

- పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్ భవన నిర్మాణం కు మంత్రి శంకుస్థాపన



విశాలాంధ్ర-టెక్కలి: గ్రామాలలో అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక ఇందిరా గాంధీ సమీపంలో గురువారం 61 లక్షలతో అన్నా క్యాంటీన్ నూతన భవనం నిర్మాణం కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈరోజు అన్నా క్యాంటీన్ శంకుస్థాపన చేసుకోవడం నాకు చాలా సంతోషంగా ఉందన్నారు. పేదవాడి ఆకలి తీర్చే మహత్తర కార్యక్రమని, గత కొన్ని నెలలుగా సొంతంగా నడిపేమని, నేడు కూటమి ప్రభుత్వం టెక్కలి నియోజకవర్గానికి అన్నా క్యాంటీన్ కేటాయించడం చాలా సంతోషంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో అన్నా క్యాంటీన్లను ధ్వంసం చేశారని, పేదవాడి కడుపులపై ఆకలి దెబ్బలను నింపారన్నారు. అన్నా క్యాంటీన్ నిర్మాణం వేగవంతంగా పూర్తి చేసి ఐదు రూపాయలకే పేదవాడి ఆకలి కూటమి ప్రభుత్వం తీరుస్తుందని అన్నారు. అనంతరం మండలంలోని లింగాలవలస పంచాయతీ లింగాలవలస గ్రామ కాలనీలో మాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో 6 లక్షలతో తీసి రహదారి శంకుస్థాపన చేశారు. ప్రజలకు మెరుగైన వైద్య అందించడంలో భాగంగా లింగాలవలస గ్రామంలో 2.30 కోట్ల రూపాయల అంచనాలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి అచ్చన్న ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పించే భాగంలో గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరి గోడ ను ఎంజియన్ఆర్ఈజీఎస్ నిధులు సహాయంతో 18.60 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన ప్రహరీ గోడ ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన విద్య, వైద్యం అందుబాటులోకి తెస్తూ సామాజిక భద్రత కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి స్పష్టం చేశారు. ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. అత్యవసర సమయాలలో అన్ని ప్రాంతాల ప్రజలకు ప్రాథమిక చికిత్స అందించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు ఆరోగ్య సేవలను అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. వైకాపా ఐదేళ్ల పాలనలో గ్రామీణ రోడ్లు పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. చాలా గ్రామాలలో రహదారులు నామరూపాలు కోల్పోయినప్పటికీ కనీస మరమ్మత్తులు ఐదేళ్లు చేపట్టలేదని ఆరోపించారు. గ్రామాలకు మౌలిక సదుపాయాలు కలపనే లక్ష్యమని పేర్కొన్నారు. లింగాలవలస పంచాయతీలో రహదారులు, డ్రైనేజ్, వంటి మౌలిక సదుపాయాలను కల్పించడంలో కోటమ్మ ప్రభుత్వం ముందుంటుందని మంత్రి హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలు మెరుగు పరచాలని లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. పాఠశాల సమీప గేటు నుండి పాఠశాల వరకు రహదారి కి ఎస్టిమేట్ అంచనా వేయమని అధికారులకు ఆదేశించారు. అలాగే రాష్ట్రంలో మధ్యాహ్న భోజన పథకం కింద విద్యార్థులు ప్రశాంతంగా తినేలా ప్రతి పాఠశాలకు మిడ్ డే మీల్ భవనముని ఏర్పాటు చేయాలని గ్రామ నాయకులు గ్రామస్తులు మంత్రికి కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలోనే మీ ఆలోచనను ప్రభుత్వం దృష్టిలో పెట్టి ప్రతి పాఠశాలకు షెడ్డు నిర్మించే విధంగా ప్రతిపాదన తెస్తామని హామీ చేశారు. ప్రతి కార్యకర్తకు ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. లింగాలవలస పంచాయతీ అభివృద్ధికి, సంక్షేమానికి తొలి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. టెక్కలి నుండి పాతపట్నం వరకు డబల్ రోడ్డు నిర్మాణం త్వరలోనే చేస్తామని, లక్ష్మీపురం గ్రామానికి రహదారి, కల్వర్టు నిర్మాణానికి కూడా త్వరలోనే ప్రభుత్వం దృష్టిలో పెట్టి పనులు జరిగేలా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఏ పంచాయతీలో అయినా ప్రభుత్వం ఇచ్చిన పనులను సరివేగంగా పూర్తి చేయాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం కృష్ణమూర్తి, కోటబొమ్మాలి మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, మండల అధ్యక్షులు బగాది శేషగిరిరావు, మాజీ సర్పంచ్ సంపతిరావు రవీంద్రనాథ్, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ కణితి కిరణ్ కుమార్, కూటమి నాయకులు, వైసీపీ సర్పంచ్ రాఘవరావు, ఎంపీపీ ఆట్ల సరోజనమ్మ, రెవెన్యూ అధికారులు, విద్యా శాఖ అధికారులు, వైద్య అధికారులు, పోలీస్ సిబ్బంది, కూటమి కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఖరీఫ్‌లో రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలి

- శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్

- వ్యవసాయశాఖ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

విశాలాంధ్ర-శ్రీకాకుళం: రానున్న ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులందరూ సహకరించాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ సూచించారు. నగరంలోని వ్యవసాయశాఖ కార్యాలయంలో అధికారులతో ఎమ్మెల్యే గొండు శంకర్ సమీక్షా సమావేశం గురువారం నిర్వహించారు. రైతులకు ఎరువులు, విత్తనాలు సరఫరాను సకాలంలో అందజేయాలని సూచించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో ఎరువులు, పురుగు మందులను రైతు లకు సకాలంలో అందించాలని, ఎటువంటి అసౌకర్యం కలుగ కుండా చూడాలన్నారు. గతంలో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులు పునరావృతం కాకుండా చూడాలని చెప్పారు. నియోజకవర్గంలో మొక్కజొన్న పంట విస్తీర్ణం ఎలా పెరిగేలా అధికారులకు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. సబ్సిడీపై ప్రభుత్వం అందిస్తున్న పనిముట్లను సకాలంలో రైతులకు అందజేసి అధునాతన వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించాలని చెప్పారు. అలాగే సెరీ కల్చర్, హార్టి కల్చర్ పంటలు సైతం విస్తరించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. వ్యవసాయశాఖ అనుబంధ శాఖలైన మత్స్యశాఖ, పశుసంవర్ధకశాఖ, మైక్రో ఇరిగేషన్ శాఖలతో కలసి సమన్వయం చేసుకొని రైతులకు అందుబాటులో ఉంటూ ఖరీఫ్ సీజన్ లాభదాయకంగా ఉండేలా సహకరించాలని చెప్పారు. రైతుసేవా కేంద్రం ఇన్‌చార్జ్‌లకు అవగాహన కల్పించేందుకు శిక్షణా తరగతులు నిర్వహించాలని అన్నారు. నియోజకవర్గంలో రైతులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందజేసి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు గ్లోబల్ లీడర్ గా ఎంపిక పై అభినందనలు

విశాలాంధ్ర-జలుమూరు: కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు అరుదైన గౌరవం దక్కిందని యంగ్ గ్లోబల్ లీడర్స్ అవార్డుకు ఎంపిక కావడం ఎంతో ఆనందదాయకమని సారవకోట మండల అధ్యక్షులు చిన్నాల కూర్మినాయుడు అన్నారు. 50 దేశాల్లో 116 మంది ఎంపిక అయితే అందులో ఆంధ్రప్రదేశ్ శ్రీకాకుళం జిల్లా మన ఎంపీ ఎంపిక కావడం ఈ జిల్లా వాసుల అదృష్టమని ఆయన అన్నారు. 40 ఏళ్ల లోపు వయసు ఉండి వేరువేరు రంగాల్లో తమ దైన ముద్ర వేసి యువకులకు ఏటా యంగ్ గ్లోబ్ లీడర్స్ అవార్డు ప్రధానం చేయనున్న కార్యక్రమంలో రామ్మోహన్ నాయుడు ఒకరు కావడం ఆనందాయకమే అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సాయంత్రం కలిసిన ఆయన ఈ విషయాన్ని వివరించారు.

బిండాని వారి చెరువుని శాశ్వత మరమ్మతులు చేపట్టండి

విశాలాంధ్ర-జలుమూరు: సారవకోట మండలం అలుదు ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న బిండాని వారి చెరువును శాశ్వత మరమ్మతులు చేపట్టాలని అంబికా యువజన సేవా సంఘ సభ్యులు కోరారు. 180 ఎకరాలకు సాగునీరు అందించే ఆయకట్టు గల ఈ చెరువును శాశ్వత మరమ్మ చేస్తే రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని వారు అన్నారు. గట్టిగా వర్షం పడితే నిండిపోవడం గట్టిగా ఎండ పెడితే ఎండిపోతుందని ఈ చెరువును అభివృద్ధి చేయమని దశాబ్దాలు క్రితం ఆనాటి జిల్లా కలెక్టర్ శ్రీకాంత్ కోరగా ఆయన స్వయంగా పరిశీలించి దీని అభివృద్ధికి ప్రణాళిక తయారు చేసి రైతుల కోరిక నెరవేర్చమని హామీ ఇచ్చారని అనంతరం ఆయన బదిలీపై వెళ్లడంతో ఈ చెరువు అలానే ఉండిపోయిందని వారు అన్నారు. ఇప్పటికైనా స్థానిక పాలకులు, అధికారులు పరిశీలించి ఈ చెరువు శాశ్వత మరమ్మతులు చేపట్టాలని యువజన సంఘ ప్రధాన కార్యదర్శి చల్ల ఆనందరావు కోరారు.

ఏపిజిఎల్ఐ ఫైళ్లను ఇకపై ఆన్లైన్‌లోనే పంపాలి

సహాయ సంచాలకులు సతీష్ కుమార్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : ప్రభుత్వ ఉద్యోగుల ఆంధ్రప్రదేశ్ జీవిత బీమా (ఏపి.జి.ఎల్.ఐ)కి సంబంధించి పాత ఫైళ్లను ఇకపై ఆఫ్లైన్‌లో పంపించవద్దని, తప్పనిసరిగా ఆన్లైన్ ద్వారా పంపాలంటూ సహాయ సంచాలకులు ఎస్. సతీష్ కుమార్ సూచించారు. మే 2024 నుండి (హెచ్‌టీటీపీఎస్://నిధి.ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఇన్) అనే వెబ్‌సైట్ లోని నిధి పోర్టల్ ద్వారా మాత్రమే ఫైళ్లను అప్‌లోడ్ చేయాలని స్పష్టం చేశారు. జీవిత బీమా ఫైళ్ల వివరాలు, నిర్బంధ బీమా ప్రీమియం, వాలంటరీ ప్రీమియం పెంపు, ఋణములు, క్లైములు, నామినేషన్ సవరణలు వంటి డేటాను ఉద్యోగులు తమ యూజర్ లాగిన్ ద్వారా నిధి పోర్టల్‌లో అప్‌లోడ్ చేసి సంబంధిత డీడీవోకు పంపించాలని తెలిపారు. 2024 ఫిబ్రవరి 16న ప్రభుత్వం జారీ చేసిన జీవో నం.19 ప్రకారం ఈ మార్గదర్శకాలు అమల్లోకి వచ్చాయి. డీడీవోలు తమ యూజర్ ఐడీ ద్వారా ఈ ప్రక్రియను పూర్తి చేసి, ప్రాసెస్ చేసి, ఎన్టాన్స్‌మెంట్ టైటిల్‌ను జెనరేట్ చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. పాత విధానంలో మానవీయంగా ఫైళ్లను పంపే విధానాన్ని ఇకపై అంగీకరించబోమని తెలిపారు. ఏపి.జి.ఎల్.ఐకి సంబంధించిన అన్ని ప్రక్రియలు ఇకపై పూర్తిగా ఆన్లైన్‌లోనే జరగాలన్నారు.

మొదటి 1000 రోజుల్లో పౌష్టిక ఆహారం కీలకం

- పౌష్టికాహారం పక్షోత్సవం, పోషణ పక్వాడ పై అవగాహన

విశాలాంధ్ర-టెక్కలి: గర్భస్థ దశ నుండి రెండు సంవత్సరాల వయసు వరకు ఉండే పిల్లలు కోసం మొదటి 1000 రోజులు చాలా కీలకమని ఎంపీడీవో సిహెచ్ లక్ష్మీబాయి అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి పి శోభారాణి ఆధ్వర్యంలో సెక్టార్- 1 పరిధి అంగన్వాడి టీచర్లకు పోషణ పక్వాడ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ అట్ల సరోజినమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ 1000 రోజుల సమయంలో సరైన పోషణ, వైద్య సేవలు అందించటమే లక్ష్యంగా ప్రభుత్వం పౌష్టికార కార్యక్రమాన్ని అమలు చేస్తుందని వివరించారు. ఈనెల 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు జరుగుతున్న పౌష్టికార పక్షోత్సవాలు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ హాజరై దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గర్భవతుల్లో రక్తహీనత నివారణ కోసం అవగాహన కల్పించారు. గర్భిణీలకు, బాలింతలకు, పిల్లలకు తప్పనిసరిగా పోషక ఆహారాన్ని అందజేయాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ పిల్లలకు ఆధార్ నమోదు ప్రక్రియ తప్పనిసరిగా చేసుకోవాలని తెలిపారు. గర్భిణీ స్త్రీలు ప్రతినెలా క్రమం తప్పకుండా బరువు, ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఐరన్ క్యాల్షియం మాత్రలు అవసరం మేరకు తీసుకుంటే ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనిస్తారని తెలిపారు. అంగన్వాడి టీచర్లు పిల్లలకు పౌష్టిక ఆహారం మరియు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు గురించి అవగాహన కల్పించడం, తల్లిదండ్రులకు పౌష్టిక ఆహారం మరియు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు గురించి అవగాహన అందించడం, పిల్లలు ఎదుగుదల మరియు పౌష్టిక ఆహార లోపాలను గమనించడం, స్థానిక ఆరోగ్య సిబ్బంది మరియు ఇతర సంబంధిత అధికారులతో సమన్యాయం చేసుకో వడం, పోషణ పక్వాడ కార్యక్రమాలను సక్రమం గా నిర్వహిం చడమే టీచర్ల యొక్క బాధ్యతని తెలిపారు. అనంతరం గర్భిణీలకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిడిపిఓ ఉమామహేశ్వరి, మండల విద్యాశాఖ అధికారి- 2 డి చిన్నారావు, సూపర్వైజర్లు, టీచర్లు, గర్భిణీలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.